# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు కొమండూరి ఫణీంద్రాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 02, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నామని ప్రజాపాలనకు అంతటా అద్భుతమైన స్పందన వస్తుందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని దివాలా తీసింది అని వారు చేసిన నష్టాన్ని సరిదిద్దుకుంటూ తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ఎంతో గొప్పదని తమ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందించేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. ఆలేరును అభివృద్ధి పదంలో నడిపించడమే తమ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో పలువురు పేదలకు సన్నబియ్యాన్ని అందించి ఈ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ , ముక్కెర్లమల్లేష్ యాదవ్, కానుగు బాలరాజు గౌడ్ బంధారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






నల్గొండ (కనగల్), మేజర్‌న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి ఉగాది పండుగా పర్వదినంను పురస్కరించుకుని ప్రారంభించిన సన్నబియ్యం పథకంలో భగాంగా మంగళవారం మండలంలోని గడ్డంవారి యడవల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పథకం కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు.గ తంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు,రేషన్‌కార్డులు,ఉచిత బస్సుసౌకర్యం కల్పించలే,ఉచిత కరెంటు ఇవ్వలే,రూ. 2లక్షల రుణమాఫీ చేయలేదని విమర్శించారు.నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతి పథకాన్ని అమలు చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం దానిని బొంద పెట్టామని దానిని యాది మరవాలన్నారు.యడవల్లి గ్రామంలో రూ4.36 కోట్ల నిధులతో అండ్రైనేజీ, సీసీ రోడ్లు,ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి పనులను ప్రారంభించుకుంటున్నామని తెలిపారు.అంతక ముందు హెలిప్యాడ్ ద్వార నేరుగా యడవల్లి గ్రామానికి చేరుకుని ఐకేపీ కొనగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందలన్నారు. గతపాలకులు ఆంధ్రకు నీళ్ల తరలించి ఎస్సెల్బీసీని పట్టించుకోలేదని గుర్తుచేసారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం టన్నెలు పనులకు రూ.4518 కోట్లు కేటాయించామని పేర్కోన్నారు.ఎడవల్లి చెరువు కింద అలుగు గండి మరమ్మతులకు రూ.30లక్షలు మంజూరు చేసామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పణలో భాగంగా రాజీవ్ యువవికాసం పథకం అనే అద్భుత పథకం తీసుకవచ్చిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఏలాంటి పైరవీలు లేకుండా ఇస్తామన్నారు.రాష్ట్రంలో నేటికి 50వేల ఉద్యోగాలు మంజూరి చేసామన్నారు.ఈ నెల 7న బక్కతాయికుంట, నర్సింగుభట్ల, ఇరిగేషన్ పనులకు శంకుస్థాన చేయనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడతూ సన్నబియ్యం రైతు కూలీలకు, బడిపిల్లలకు మద్యాహ్నభోనంకు, అంగన్‌వాడీలకు అందివ్వాలంటే ప్రతి రైతు సన్నాలు (వరిని) ఎక్కువగా సాగు చేయాలన్నారు. రేషన్ బియ్యం తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డిఆర్‌డీవో పిడీ శేఖర్‌రెడ్డి,మార్కేటింట్ ఏడీ ఛాయదేవి, డీసీవో పత్యానాయక్, ఈఈ గిరిధర్,ఆర్టీఏ సభ్యులు కూసుకుంట్ల రాజురెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అద్యక్షుడు గోలి నర్సిరెడ్డి,మాజీ జడ్పీటీసీలు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అద్యక్షులు గడం అనూప్‌రెడ్డి, తహసీల్దారు పద్మ, డీటి సైదులు,ఆర్ఐలు యాదయ్య,పీపీ నాంపల్లి నర్సింహ్మా, భాగ్య, ఎపీఎం హరి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వెలుగు సీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా పేదల ఆకలి తీర్చే సన్నబియ్యం అని, తెలంగాణలో పేదప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపల్ పట్టణం సమ్మద్ చౌరస్తా లోని షాప్ నెంబర్ 03 వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల దారిద్ర రేఖకు దిగువ కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలి తీర్చడానికి భవిష్యత్తు తరాలకు అనుగుణంగా, పేద కుటుంబాలు ఆకలికి గురికాకుండా, పౌష్టిక, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గత ప్రభుత్వం ఏనాడు కూడా పేదలకు సన్న బియ్యం

మిగతా 2లో

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను కలిసిన పాత్రికేయులు



దామరచర్ల, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ కోటా కింద ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన సామాజికవర్గానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ అయిన ఎమ్మె ల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌ను మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి రాంబాబు, కొత్తపలి సైదులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లాలని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను కోరారు. ఎమ్సెల్సీగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

### అశ్వసేన యూత్ ఆధ్వర్యంలో

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### – ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : వేసకాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఉమ్మడి జిల్లా డీసీసీబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో అశ్వసేన యూత్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనియం అన్నా రు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి మరెందరికో మార్గదర్శకం కావాలన్నారు. యువకులు యువ నాయకులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్,మాజీ ఎంపీపీలు పోలగోని సత్యం గౌడ్, కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య, చొల్లెడు మాజీ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి, పందుల శ్రీను, జిట్టగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం యాదయ్య, పందుల మల్లేష్, పందుల ఉదయ్, దుబ్బ రవి వర్మ, జిట్టగోని సైదులు, సునిల సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్నబియ్యం పథకానికి కేంద్రం రూ.10 వేల కోట్ల సబ్సీడి

### – బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత సన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల సబ్సీడి ఇస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి ఇచ్చే 6 కేజీలలో 5 కేజీలకు కేంద్రం పదివేల కోట్లు రూపాయిలు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఉచితంగా ఇస్తున్నట్లు గొప్పగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు అక్రమాలపై, రేషన్‌కార్డుల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఉరికించి కొడతామని కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారన్నారు. కేంద్రం సబ్సీడి కింద నేఇధులు కేటాయిస్తుంటే ప్రధానమంత్రి మోడీ పెట్టాలని డిమాండ్ చేశారు.అసమర్ధ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.సెంట్రల్ యూనివర్సీటికి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్‌ప్రభుత్వం ఆక్రమిస్తుంద న్నారు. అందులో ఉన్న వన్యప్రాణులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతుభరోసా,అందరికి రాలేదని, తులం బంగారం ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా సబ్సీడి కింద ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలు ఇస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చూపెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే కేసులకు బిజెపి భయపడదన్నారు. సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు సంకల మద్ది సత్యనారాయణరెడ్డి,పాలకవీడు బిజెపి మండల అధ్యక్షులు నరినాయక్, ఉరిమళ్ల రామ్మూర్తి,కాలం నాగయ్య,ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



### ఏకగ్రీవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి

## తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం తాపీ కార్మిక సంఘం వారి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా కార్మిక సంఘం పెద్దలు కార్మి కుల ఏకాభిప్రాయంతో సంఘం నూతన కమిటీని 18మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పబ్బాల శ్రీరా ములు వంశరాజ్, ఉపాధ్యక్షులుగా దొమ్మాట కుమ్మరి సంజీవ, ప్రధాన కార్యదర్శి పబ్బాల రాజు, వంశారాజ్ కోశాధికారి, పబ్బాల ఉప్పలయ్య వంశరాజ్, సహాయ కార్యదర్శి పబ్బాల రమేష్ వంశరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీని మాజీ అధ్యక్షులు ముఖ్యర్ల కొమురయ్య యాదవ్, నాగపురి శ్రీను, కంబాల జహంగీర్, ముఖ్యర్ల సత్యనారాయణ యాదవ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ ఎన్నికలో 150మంది తాపీ కార్మిక సంఘ సభ్యులు పాల్గొని ఈ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఈ తాపీ కార్మిక సంఘం బాధ్యతను మాపై నమ్మకంతో పెట్టినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్మిక సంఘంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకునేందుకు పూర్తి బాధ్యత వహిస్తాము. దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడిపే ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే బిల్డింగ్ కాంట్రాక్టు విషయంలో ఎవరైనా ఇంటి యజ మానులు, గుత్తేదారులకు నష్టం కలిగించే విధంగా చేస్తే గుత్తేదారులకు సంగ సభ్యు లకు వెన్నంటూ ఉండి వారికి తగిన న్యాయం చేస్తాము. అలాగే ఈ కమిటీ ఏర్పా టుకు కృషి చేసిన ఘత కమిటీ వారికి పెద్దమనుషులకు పేరు పేరునా కృత జ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో 150మంది సంగ సబ్యులు పాల్గొనడం గమనార్హం.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో కాంగ్రెస్ శ్రేణులు మర్రిగూడ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ ఏ రాష్ట్రం లో అమలు లేని పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం చరిత్రత్మక మైన నిర్ణయం అని ఆయన కొనియాడారు. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుం బంలో ప్రతిరోజు సన్న బియ్యంతో నిరుపేద కుటుంబంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకలి తీర్చారని పేర్కొన్నారు. రేషన్ దుకాణాలు ప్రారంభించిన వెంటనే నిరుపే ద ప్రజలు ఎంతో ఆనందోత్సాహంతో మునిగి తేలుతున్నారని సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ అనిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పం చ్ మాసా నిలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, వీరమల్ల లోకేష్ గౌడ్, పగడాల లింగ య్య, మాతంగి నవీన్, ఆయా గ్రామాల సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



## పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలనే ఆలోచన చెయ్యలేదని విమర్శించారు. కూలిపోయే ప్రాజెక్టుల మీద కాంట్రాక్టు కోసం డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలను 40 శాతంకి పైగా పెంచారని ఈఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ ఈసందర్భంగా గుర్తు చేశారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ నిధుల కింద 56.18 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## యువతీ యువకులలో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడలు దోహదపడతాయి

### డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : యువతీ యువకులలో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడలు దోహదపడతాయని డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ సందర్భంగా మునుగోడు నియోజవర్గం వెల్మకన్నె గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ గట్టుప్పల్ మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ సహకారంతో నిర్వహిం చి గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీ యడానికి డివైఎఫ్ఐ మంచి ప్రయత్నం చేస్తుందని కొనియాడారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా యువతీ యువకులను, విద్యార్థులను ఉత్తేజ పరచ డానికి కుల,మత బేధాలు లేకుండా, విద్యార్థులు, యువతీ యువకులు స్నేహభా వంతో మెలిగే విధంగా క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువకులు గంజాయి, డ్రగ్స్, ఆసాంఘిక కార్యక్రమాలపాలకు దూరంగా ఉండాలని, చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో నడిచి సమాజం మార్పుకు కృషి చేయాలని కోరారు.చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవడమే కాకుండా, డ్రైవింగ్‌కి కావలసిన పరిమితులు లేకపోవడంతో కేసులయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. దీనివలన భవిష్యత్తులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలిగే ప్రమాదం ఉన్నదన్నారు. యువకులు ఎలాంటి బెట్టింగ్ యాప్ లకు పాల్పడకుండా ఉండాలని ఈ యాప్ వల్ల ఆర్థికంగా మరియు మానసికంగా నష్టపో వద్దని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల అవకాశాలకై డివైఎఫ్ఐ కొట్లాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు పరసగోని నితిన్, సహాయక కార్యదర్శి రావుల వెంకట్, సిఐటియు మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, క్రీడాకారులు మహేష్, పవన్ కళ్యాణ్, రామకృష్ణ, శివ, మహేందర్ పాల్గొన్నారు.


## గ్రామంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

### – సురపాంగ చందు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామం లోని పలు సమస్యల పరిష్కారానికై ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురు పంగ చందు రామచంద్రపురం గ్రామ ప్రజల తరఫున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్, అసంపూర్తిగా ఉన్న బిసి కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయాలని, అవసరమున్న చోట సీసీ రోడ్లు మంజురు చేయాలని, వ్యవసాయ బావుల వద్ద 2 నూతన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసే విధంగా సంబధిత అధికారులతో చర్చించాలని కోరడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉగ్గి దుర్గా ప్రసాద్, కొండోజు రోహిత్ పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

## కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపెల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఆసక్తి కలిగిన కబడ్డీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6న కొంపెల్లి గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు సకాలంలో హాజరై శ్రీ రాములవారు ఆశీస్సులు పొందాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 10 వేల రూపాయలు క్రితిక హాస్పిటల్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, మేనేజింగ్ డైరెక్టర్ నరసింహా గౌడ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల కబడ్డీ క్రీడాకారులు 9912770884 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకొన గలరని కోరారు. ఏప్రిల్ 3,4,5 తేదీలలో కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆర్థిక సహాయం చేసిన బాల్య మిత్రులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన2003 – 2004 టెన్త్ క్లాస్ బ్యాచ్ తోటి స్నేహితుడు దేశగాని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి 2023 24 టెన్త్ క్లాస్ తోటి స్నేహితులు ఆయన భార్య దేశ గాని మహేశ్వరికి క్వింటా బియ్యం, పన్నెండు వేల రూపాయలు, ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చూపారు. అంతకు ముందు కూడా తోటి విద్యార్థి అయినటువంటి చింత రేణుకకి విజయవాడ వరదలలో చిక్కుకున్నప్పుడు వారి కుటుంబానికి కూడా అరకింట బియ్యం, 35 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలు ఉన్న స్నేహితుల కుటుంబానికి అండగా నిలవడం సంతోషకరమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు కిన్నెర బాలకృష్ణ మహమ్మద్ జాన్, సముద్రాల కిషోర్, పేరూరి పురుషోత్తం, రంగినేని శ్రావణ్, శ్రీలక్ష్మి, చంద్రకళ, సంధ్య, చిరు సైదులు, ఒగ్గు జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి

మద్రిగూడ, మేజర్‌న్యూస్ : మారమ్మ యాడి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగ ఖుదభక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి బండ తండలో గిరిజనుల ఆరాధ్య దైవం వేడుకలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగను ఘనంగా నిర్వహించారు. పాశం సురేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబోతు నాయక్ లక్ష్మణ్, పాండు, కొర్ర శ్రీను, టీచర్, పందుల పాండు గౌడ్, కొర్ర శ్రీను, సుధాకర్, కొర్ర రమేష్, బంజారా బ్రదర్స్ ఉన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం వేదాగమ పండితులు శ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధానులు, వట్టికోడు శ్రీనివాస శర్మ, మోపోజు కిరణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ దేవాలయ ప్రారంభోత్సవం నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణం నిర్వహించడం వల్ల స్వామివారి అనుగ్రహంతో ఈ ప్రాంతం పాడిపంటలతో సుభిక్షంగా ఉందని అన్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని పరిసర ప్రాంత భక్తులు, మండల కేంద్రంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు,అర్చకులు, భక్తులు, మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు చేసుకోవాలి

## ఎంపీడీవో సుజాత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి ఇడబ్ల్యుఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చును. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలెను. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెను. దరఖాస్తు ఆన్‌లైన్ లేదా వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్‌లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రము యందు సమర్పించవలెను. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్‌లైన్ యందు దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది 14.04.2025. దరఖాస్తు చేసుకుంటూ కావలసిన డాక్యుమెంట్లు:– ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికెట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికెట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫోటోలు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు, క్యాస్ట్ పెడితే చాలు

## తహసీల్దార్ శేషగిరిరావు



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో స్థానిక తహసీల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం అనే పథకానికి క్యాస్ట్ ఇన్‌కం కోసం భారీ సంఖ్యలో దరఖాస్తు రావడంతో సర్వర్ బిజీ కావడం వల్ల క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు రావడం ఇబ్బందిగా మారిందని అన్నారు. లేటు అవుతున్నాయి కనుక ప్రజలు అర్థం చేసుకొని పాత క్యాస్ట్, రేషన్ కార్డు ఈ రెండు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో అప్లయి చేసుకోవచ్చని శేషగిరిరావు తెలిపారు.

# గోటి తలంబ్రాలు కళ్యాణానికి సమర్పిస్తే పుణ్యఫలం



గరిడేపల్లి,మేజర్‌న్యూస్: ఈ నెల 6వ తేదీన జరగబోయే శ్రీసీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని మాజీ జడ్పిటిసి,రామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో గోటి తలంబ్రాలు ఒలిసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగా గత 15 రోజులుగా రామాలయంలో మహిళలు వరి ధాన్యాన్ని గోటితో ఒలిసి సహజ సిద్ధంగా తలంబ్రాలను సిద్ధం చేస్తూ స్వామివారి సేవలో తరలిస్తున్నారు. జగత్ కళ్యాణంలో అతి పవిత్రంగా భావించి గోటి తలంబ్రాలను తమ పంట పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని గోటితో వలసి గోటి తలంబ్రాలను సీతారామ కళ్యాణానికి సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో రాగిరెడ్డి లీల, బండ మంగమ్మ, బొంత నాగమ్మ, ధనమ్మ, సాయమ్మ పాల్గొన్నారు.

# జగన్నతండా వాగు పై వంతెన రహదారి నిర్మించాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని కోటయ్యగూడెం, జగన్నతండా గ్రామాల మధ్య ఏళ్ల తరబడి వంతెన రహదారి లేక ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. దిర్శించర్ల, నర్సయ్యగూడెం రెండు చెరువుల పెద్దకాలువ వరద నీరు, వాగు వంతెన లేక వర్షాకాలం, వేసవికాలం ప్రజలు నిత్యం రాకపోకలు దిర్శించర్ల, చిల్లప్పవారిగూడెం, ముత్యాలమ్మ కుంట నుండి ప్రజలు, రైతులు నిత్యవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే వాగుపై వంతెన ఏర్పాటు రహదారి నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోదాడ కార్పెంటర్ల యూనియన్ సంఘం అధ్యక్షులు రేపూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్పెంటర్ల సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ధరలు తగ్గించి పనులు చేస్తుండడంతో స్థానికంగా ఉండే తాము తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు సంఘంలో సభ్యత్వం తీసుకొని సంఘం నిర్ణయించిన ధరలకు చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమన్నారు. అదేవిధంగా కార్మికులందరూ తప్పనిసరిగా కార్మిక శాఖలో తమ పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లేపల్లి శ్రీధర్ చారి, సమన్వయ కమిటీ చైర్మన్ అద్దూరి అంజయ్య చారి, కార్యదర్శి నెల్లూరి భ్రమరాచారి, కోశాధికారి నాంచార్ల ఉపేంద్ర చారి, ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్ష్, జూకంటి ఉపేంద్ర చారి, సతీష్, రాము చారి, యలమంద చారి, శ్రీనివాస చారి, గంటా చారి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్: 10వ తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్‌ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమి నిర్వాహకులు మాథ్స్ వినోభారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అకాడమి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్, ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం 984841821 సంప్రదించాలన్నారు.

# పలు పార్టీల నాయకుల అక్రమ అరెస్టు



మునుగోడు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టిన ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు. మంగళవారం యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సిపిఎం నాయకులను మునుగోడు పోలీస్‌లు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.విద్యార్థి నాయకుల అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారాన్నారు. భూములను కాపాడేందుకు ప్రశ్నించిన 60 మంది విద్యార్థులను అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించడంను తీవ్రంగా ఖండించారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మీర్యాల భరత్, యాస రాణి శ్రీను, వంటేపాక రమేష్ ఉన్నారు.




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : హైదరాబాదు నగరంలోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు మంగళవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ భూ బకాసురులను అడ్డగిస్తున్న యూనివర్సిటీ విద్యార్థి విద్యార్థినుల, విద్యార్థి సంఘాల ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తూ ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కార్పోరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు బడా భూస్వాములకు కట్టబెట్టాలని చూస్తున్న అని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు నాడు నేడు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు పర్యావరణాన్ని కాపాడాలని పక్షులు జంతువులు ఒకవైపు అరణ్య రోధనలు చేస్తున్న ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేస్తుంటే వారిని అరెస్టు చేసి అక్రమ కేసులు పెడతామంటూ బెదిరిస్తూ నిర్బంధాలకు గురి చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా చలో హైదరాబాద్ సేవ్ హెచ్‌యుసి కార్యక్రమానికి సిపిఎం పార్టీ పిలుపునివ్వడం జరిగింది. అందుకుగాను సిపిఎం పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొంటారని భయంతో ప్రభుత్వం పోలీసు యంత్రాంగంతొ సిఐటియు సిపిఎం పార్టీ కార్యకర్తల అరెస్టు భాగంగా ఈరోజు మండల పోలీసులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇరువురు రమేష్ నెమ్మాది పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రభుత్వ భూమిని వేలం వేయదు, ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం అమ్మోద్దని నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలంపాట విరమించుకోవాలని, ప్రభుత్వం నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం యొక్క వైఖరి నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలను ఆపాలని వందలాది మంది పోలీసులు, జేసీబీలు, బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నెలకూర్చడంతోపాటు, నెమళ్ళు, దుప్పులు, జింకలు అరుదైన పక్షిజ




తులను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలో ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కల్పిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోడ్లమీద వచ్చి నిరసన తెలియజేస్తే ఎక్కడికి అక్కడ అరెస్టులు వేసి నిర్బంధాలను కొనసాగించడం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మంది మేధావులను తయారు చేసే యూనివర్సిటీ భూములను వేలం వెయ్యడం సరైన నిర్ణయం కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలినీ ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది అర్ధరాత్రి నుండి ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా వ్యాప్తంగా నాయకులను వలిగొండ, ఆలేరు, రామన్నపేట, బొమ్మలరామారం, పచంపల్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు, వారిని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ అధ్యక్షులు నేహాల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, పట్టణ నాయకులు శ్రీవర్, అభినవ్ పాల్గొన్నారు.



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా యువ మోర్చా నాయకులను హెచ్‌సియు భూమి రక్షించడానికి వెళ్తారని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ముందస్తుగా బీజేవైఎం జిల్లా అధ్యక్ష పట్నం కపిల్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, కటకమోజు ఉషా కిరణ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి పచ్చని ప్రకృతిని నాశనం చేస్తూ కుతంత్రాలతో సాగుతున్న కాంగ్రెస్ పాలన అని అన్నారు. హెచ్‌సియులో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్ని అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే భూములను తెగ అమ్మడమా...? ప్రజా పాలన అంటే ప్రకృతిని సర్వనాశనం చేయడమా....? ప్రజా పాలన అంటే విద్యార్థులను యువకులను అక్రమ కేసులతో అరెస్టు చేయడమా...? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన రోజులను గుర్తు చేస్తూ నియంతృత్వ పాలనను తెలంగాణలో అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నూకలు దగ్గరపడ్డాయి అని అన్నారు. విధ్వంసం నిర్బంధం నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిష్టిబొమ్మలను ఖననంచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



మోత్కూరు, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్లో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో వారికి మద్దతుగా స్థానిక బిఆర్ఎస్వి నాయకులు వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మ బలిదానాల వల్ల ఏర్పడ తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రిగా ఉంటూ విద్య వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే అని దుయ్యబట్టారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు రాజేష్, జంగ శివ, పబ్బు ప్రవీణ్, జిట్ట సాయి కుమార్, నవీన్ కుమార్ ఉన్నారు.



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటు పడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం అని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి అన్నారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ధర్నాకు వెళ్తున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ అని ఆయన గుర్తు చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవాలు చేస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అని ఆయన అన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది అని ఆయన అన్నారు. విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ,ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన, యూనివర్సిటీ భూముల పైన రాజకీయం దారుణం అని ఆయన అన్నారు.వందల బుల్డోజ ర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి అని అడి గారు. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని అన్నారు.పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది అని అన్నారు.ఒక ఎన్విరాన్మం టల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారు. ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేశారా అని ఆయన ప్రశ్నించారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది అని గుర్తు చేశారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది అని ఆయన అన్నారు. ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది అని ఆయన అన్నారు.. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు. వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళు న్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు, కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదు? అని అన్నారు.అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వీ మిడిదొడ్డి. నరసింహ, కానుగుల సురేష్ తదితరులు ఉన్నారు.

# వాడవాడలా

# సన్న బియ్యం సంబరాలు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డమాచవరం గ్రామంలోని రేషన్‌షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు రేషన్‌షాపుల ద్వారా నాణ్యమైన బియ్యం అందించి కడుపు నింపాలన్నదే ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. కార్యక్రమంలో భిక్షం, యరగాని గురవయ్య, చిమట సైదులు, నరసింహారావు, నాగరాజు, రేషన్ డీలర్ రాగం లింగయ్య, శీలం ఆదెమ్మ, గూడెపు నాగలింగం, వీరబాబు, రాములు, గోపాలం, కోటేశ్వరరావు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం



పథకం అద్భుతమైన పథకమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలోని రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో చవగాని సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదం, చామకూరి మధు, మాజీ వార్డు మెంబర్ మేరిగ రామయ్య, శాంతయ్య, జార్జి, చంద్రరావు, రాజారత్నం, కోటయ్య, గురవయ్య, శ్రీను, సీతయ్య, మత్తయి, ఇసాక్, రేషన్ డీలర్లు వరలక్ష్మీ పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చే పట్టిన సన్నబియ్యం పథకాన్ని





లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దిర్శించర్ల గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్య క్రమాన్ని ఆయన మాజీ జడ్‌పిటిసి రాపోలు నరసయ్య, మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ నర్సింహారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. కార్య క్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాండునాయక్, రేషన్ డీలర్ గెల్లి లక్ష్మీ నర్సింహారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మోదాల వెంకటసైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డులో***

మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా తహసీల్దార్ సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డిలు ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మాజీ వైస్ చైర్మన్ అలక సరిత, మాజీ కౌన్సిలర్ నూకల సుగుణ, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, సాయిరాం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని అడ్డగూడూర్ మండల కేంద్రంలో రేషన్ షాప్ నెంబర్-1లో ఎమ్మెల్యే చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి నిరుపేద కుటుంబం సన్న బియ్యం అన్నం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని అన్నారు. పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి చేసింది ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శేషగిరిరావు, ఏఎస్ఓ రోజారాణి, డిటిసి నర్సింగరావు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు రేషన్ షాపు డీలర్ గంగేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, పిఏసిఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, కొమ్ము సత్యనారాయణ, కడారి రమేష్, బాలెంల సైదులు, బాలెంల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో రేషన్ షాపు నెంబర్-15లో



ఎమ్మెల్యే మందుల సామెల్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఇదివరకు రేషన్ షాపులలో ఇచ్చే దొడ్డు బియ్యం ప్రజలకు ఉపయోగకరంగా లేక అమ్ముకోవడం జరిగిందని అన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీతో పాటు మరికొన్ని నిత్యావసర వస్తువులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుడిపాటి నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, తహసీల్దార్ దయానందు, ఎంపిడిఓ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. మంగళవారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 6లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వారు నాణ్యమైన బియ్యం తినాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న



బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికీ ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం (రేషన్ దుకాణం) 5 నందు సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు.భారతదేశంలోనే 85 శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల, అణగారిన,దళిత,గిరిజన, మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని, ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, బియ్యం మార్పులకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న దిగువన ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తెల్లరేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు. అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు జరుగుతుందని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తుంగతుర్తి అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. మండల పరిధిలోని కొంతమంది రైతులకు పట్టా కాని భూములను త్వరలోనే పట్టాలు చేయిస్తామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందే దిశగా ప్రయత్నాలు చేస్తానని, మండల పరిధిలోని గుండ్ల సింగారం బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,నాయకులు జటంగి గణేష్ యాదవ్, భూరెడ్డి సంజీవరెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల సేవల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, నకిరేకంటి వెంకన్న, సాబాది వాసు, బత్తిని వెంకటేష్, ఫజ్జుల్ల, దేవరకొండ సాయి, తహసిల్దార్ శ్రీనివాసరావు,రేషన్ డీలర్లు జహంగీర్, మారయ్య, శంకర్, మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మీనారాయణతో కలిసి గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేముల సత్యనారాయణ కలిసి పాల్గొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు.



# సన్న బియ్యం పథకం ప్రారంభించిన పలువురు ప్రముఖులు



హాలియా మేజర్ న్యూస్. నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్నబియ్యం కార్యక్రమాన్ని అంగడి బజారు లోగల రేషన్ షాపులో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ వలన రేషన్ బియ్యం అక్రమ రవాణా కి అవసరం ఉండదని. లబ్ధిదారులందరూ కూడా సన్న బియ్యం వినియోగించుకుని లబ్ధి పొందాలని. త్వరలోనే సంక్షేమ పథకాలు అన్ని కూడా అమలు అవుతాయని ప్రజలందరూ సంక్షేమ పథకాలన్నీ కూడా సద్వినియోగం చేసుకొని తద్వారా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. పిల్లి ఆంజనేయులు. రాజా రమేష్ యాదవ్. ఎమ్మార్వో రఘు. ఆర్ఐ నవీన్ కుమార్. గౌని సుధారాణి . రాజేందర్ రెడ్డి. మాజాహార్ .గడ్డం రమణయ్య. యువ దళిత నాయకులు.నకరికంటి సైదులు .యేసు రాజు. స్థానిక కౌన్సిలర్స్. డీలర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు .కార్యకర్తలు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** పేదవారి ఆకలి తీర్చడం కోసమే బియ్యం కార్యక్రమం కాంగ్రెస్



ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూముల భుజంగరావు అన్నారు. మండలంలో వివిధ రేషన్ షాపులలో గ్రామాలలో ఏప్రియల్ 1 నుండి ప్రతి పేదవారికి 6 కేజీల సన్న బియ్యం కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని మండల పరిధిలోని ధూపహాడ్ న్యూ బంజర హిల్స్ వివిధ గ్రామాలలో ఆయన ప్రారంభించి మాట్లాడుతూ పేదలకి సన్న బియ్యం పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం ఉచితంగా పంపిణి చేసి ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం ఇస్తుందని ఎట్టి పరిస్థితిల్లో సన్నబియ్యం స్థానం లో దొడ్డుబియ్యం ఇవ్వకూడదని సన్నబియ్యంలో ఎఫ్ ఆర్ కే (ఫోర్ట్ ఫైడ్ రైస్ కేర్నల్స్) పోషకాలతో కూడిన గుళికలు ఉంటాయని అవి ప్లాస్టిక్ బియ్యం కావని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ -పాస్ మిషన్ ద్వారా రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 6 కేజీ ల చొప్పున ఉచితంగా పంపిణి చేయాలని, తూకంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఏప్రియల్ 1 నుండి 15 వ తారీఖు వరకు ఉదయం 8 నుండి 11 వరకు సాయంత్రం 5 నుండి 8 వరకు సమయపాలన పాటిస్తూ వందశాతం పంపిణి చేయాలని తెలిపారు. సన్నబియ్యంలో ఎలాంటి అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, దొంగరి సైదులు, రెవిన్యూ ఆఫీస్ అధికారి ఏసు, చింతమల్ల నవీన్, డీలర్ నిమ్మల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** ప్రభుత్వం సన్న బియ్యం అందించదంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండలంలోని అనాజిపురం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావుతో తాసిల్దార్ ధారావత్ లాలూ నాయక్ కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సభలో వారు మాట్లాడుతూ మాది ప్రజా ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందించనున్నట్లు తెలిపారు. దశాబ్దకాలంలో గత ప్రభుత్వం ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు రూ. 5 లక్షలతో కట్టించి ఇస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పథకంతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చి వారికి జీవనోపాధిని కల్పించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పలు ప్రజా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు ప్రతిపక్షాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అత్తి కేశవులు, దామోదర్ రెడ్డి, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోదాడ :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలు



కడుపునిండా తినేందుకు ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరపాలక శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు లాంఛనంగా హుజూర్‌నగర్‌లో జరిగిన సభలో ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం అన్ని రేషన్ దుకాణాల వద్ద ప్రజలకు పంపిణీ కార్యక్రమాన్ని సంబరాలు మిన్నంటే విధంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాలతో నియోజక వర్గంలో వాడవాడల ఉన్న అన్ని రేషన్ దుకాణాల వద్ద స్థానిక నేతలు, ప్రజాప్రతి నిధులు అట్టాసంగా ప్రారంభించారు. పథకం ప్రారంభ మొదటి రోజే సన్న బియ్యం కోసం రేషన్ దుకాణాల వద్దకు లబ్ధిదారులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వ అందిస్తున్న రేషన్ బియ్యం చూసి బాగా ఉన్నాయంటూ హర్ష వ్యక్తం చేస్తూ నాయకులతో కలిసి లబ్ధిదారులు ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా చౌక దుకాణాల ద్వారా పంపిణీ అవుతున్న బియ్యాన్ని పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రజలు ఆ బియ్యంతో కడుపునిండా తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు,లబ్ధిదారులు సన్నబియాన్ని పక్కదారి పట్టకుండా దళారులను దగ్గరకు రానీయకుండా ఇంటిల్లిపాది కడుపునిండా తినాలని కోరారు. సన్న బియ్యం ప్రారంభం సందర్భంగా చౌక దుకాణాలను రేషన్ డీలర్లు అందంగా అలంకరించారు. కాగా ప్రారంభోత్సవాలకు వచ్చిన వార్డు పరిధిలోని నేతలను, నాయకులను, ప్రజాప్రతినిధులను సన్మానించడం డీలర్లకు భారంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ కే బషీర్, మాజీ సర్పంచులు వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, ఆర్డీవో సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఉచిత రేషన్ సన్న బియ్యం పంపిణీ పథకంలో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ బండా కవిత, అంజన్‌రెడ్డి, మాజీ ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజన్‌రెడ్డి మాట్లాడుతూ సన్నబియ్యం పథకం దేశానికి దిక్సూచి అన్నారు. చరిత్రలో తిరుగలేని పథకమన్నారు. అదే విధంగా మండలంలోని కీతవారిగూడెం, గడ్డిపల్లి, రాయినిగూడెం,కాల్వాపల్లి, పొనుగోడు, కల్మల్‌చెర్వు, సర్వారం గ్రామాల్లో మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మూలగుండ్ల సీతారాంరెడ్డి, సుందరి నాగేశ్వరరావు, షేక్ చాంద్, కటికం రమేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్ :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణికి శ్రీకారం చుట్టారని పాలకవీడు మాజీ జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం బెట్టెతండా గ్రామపంచాయతీ పరిధిలోని పాద్యాతండాలో ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఉన్నత వర్గాలకు సమానంగా నిరుపేదల కడుపు నింపేందుకు ఒక్కొక్కరికి ఆరుకేజీల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాలాజీ, నాగ్య, రేషన్‌డీలర్ లాలూ, గ్రామస్తులు రత్నానాయక్, జగరాం,నాగు, మంగ్య, రవి పాల్గొన్నారు. అదే విధంగా గుండ్లపాడ్‌లో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మాజీ ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్, మాజీ జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావులు ప్రారంభించారు.

**చింతలపాలెం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టినటువంటి సన్నబియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డిలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఛౌక ధరల దుకాణాల నందు వారు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి భోజనం అందించాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని తీసుకవ చ్చారన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వేముల రంగాచారి, దొండపాడు పిఏసిఎస్ చైర్మన్ కోటిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, దొండపాటి వెంకటరెడ్డి, గుడిసె వెంకటరెడ్డి, గంధం చంద్రయ్య, నాగచారి, చింతిరాల సురేందర్, బాలచంద్రుడు, సిపిఐ మండల కార్యదర్శి రవి, సిపిఐ సీనియర్ నాయకులు గోనె అంకయ్య, చిత్తలూరి ధనలక్ష్మి, తాళ్లూరి సత్యం పాల్గొన్నారు.

## సాగర్లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళా నిలయం ప్రారంభం

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : జాతీయ అవార్డు గ్రహీత,చిత్రకారుడు, కళాకారుడు దాసి సుదర్శన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణారెడ్డి ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ నివాసాన్ని చిత్రకళా నిలయముగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దాసి సుదర్శన్ సంస్కరణ సమావేశంలో ముఖ్యఅతిథిగా హైదరాబాద్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎం వి.రమణారెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్నవారు సమాజానికి స్ఫూర్తినిచ్చే దీపం లాంటి వారిని, వారిలో దాసి సుదర్శన్ ఒకరని కొనియాడారు. దాసి సుదర్శన్ ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్నాడని అన్నారు. దాసీ సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో ప్రతి ఏటా ఒకరోజు సాహిత్యపరమైన కార్యక్రమాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. దాసీ సుదర్శన్ నిలయాన్ని కల్చరల్ సెంటర్ గా ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీనికోసం విశ్రాంత జిల్లా అధికారి రామ్మోహన రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.అనంతరం పలువురు దాసి సుదర్శన్ తో తమకు ఉన్న అనుభవాన్ని వ్యక్తపరిచారు. సాహిత్య అకాడమీ సభ్యులు ప్రముఖ సాహిత్య వేత్త ప్రసేన మాట్లాడుతూ దాసి సుదర్శన్ వేసిన చిత్రాలలో తెలంగాణ గడిలో అణిచివేతను తెలియచేసేలా,బాంచన్ దొర బతుకుల పై ప్రతిబింబిస్తాయని విశ్లేషించారు. దాసి సుదర్శన్ ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ సతీమ ణి స్వతంత్ర, కుమారుడు చక్రవర్తి, ప్రముఖకారికేచరిస్ట్ శంకర్, కూరెళ్ళ శ్రీనివాస్, ప్రముఖ చిత్రకారులు నరసింహ, విజయ్, ఆనంద్, మట్టి మనిషి వేనేపల్లి పాండు రంగారావు,సాహితీవేత్తలు రఘు,సరికొండ నరసింహరాజు, రామ్మోహన రాజు, పున్న కృష్ణమూర్తి, వేణు సంకోజు, శిల్ప కళాకారుడు శ్యాంసుందర్రావు, హరి, మున్నా, సమతా ప్రసాద్,కిరణమై, కర్తయ్య, కె. వి లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.



### బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన భోజనం అందించడం కోసమే

# సన్న బియ్యం పంపిణీ

## – ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

## – ఊకొండిలో రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన చైర్మన్





మునుగోడు, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన భోజనం అందించడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఉమ్మడి నల్గొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మండలంలోని ఊకోండి గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగున ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలనే విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. త్వరలోనే అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అనీ అన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల అర్హులైన నిరుపేదలందరికీ 10 సంవత్సరాలపాటు రేషన్ కార్డులు మంజూరు చేయలేని విమర్శించారు. రైతు కూలీలు, మహిళలు, బీసీలు, దళితులకు మంచి ఆహారం పెట్టే పథకం అన్నారు. యావత్ భారతదేశం తెలంగాణ వైపు చూసేలా సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆహార భద్రతకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ఉచితంగా పంపిణీ చేయడం లేదన్నారు. అణగారిన, బడుగు, బలహీన వర్గాల, దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ ప్రజలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ నేలపట్ల నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీలు పోలగోని సత్యం, కర్నాటి స్వామి యాదవ్, మేడి నాగలక్ష్మి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, రెవెన్యూ ఆర్ఐ సట్టు నాగరాజు, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న,నడింపల్లి యాదగిరి, మాధగోని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జిట్టగోని యాదయ్య, పందుల శ్రీను,మాధగోని దేవలోకం, యువజన కాంగ్రెస్ నాయకులు మాధగోని రుషికేష్ గౌడ్, కందుల సూర్యప్రకాష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ చలిచీమల యాదగిరి, భీమగోని ముత్యాలు,నిమ్మల జగాలు, నిమ్మల స్వామి, రేషన్ డీలర్లు గుండ్ల వీరభద్రం, ఎర్రమాద శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు పార్టీల నాయకుల అక్రమ అరెస్టు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : పోలీసుల నిర్భందాలతో, నిరసనలను పోరాటలను అపాలను కోవడం అప్రజాస్వామ్యం అని, ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు ప్రతిఒక్కరికి ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మకాని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఎం నాయకులను అరెస్టు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇందుకు విరుద్ధంగా హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెట్టె ప్రయత్నం విరమించుకోవాలని, ఆ భూమిని యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ నిరసనకు పిలుపు నిచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఆ భూమి వేలం పాట ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**వేములపల్లి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సీటి భూముల విక్రమాన్ని ఆపేంతవరకు పోరాడుతామని సిపిఎం మండల కార్యదర్శి పాదురు శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం నాయకులను తెల్లవారుజామున పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హెచ్‌సియూలో 400 ఎకరాల భూమిని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.గత వారంరోజులుగా హెచ్‌సియూలో పోరాడుతున్న విద్యార్థి లోకంపై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గమన్నారు.విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండలో నిత్యం ఆందోళనలు, పోలీసుల నిర్బంధంతో ఉండటం దేశానికి, రాష్ట్రానికి ప్రమాదం అన్నారు.



**వలిగొండ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలాన్ని ఆపాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ.మండల అధ్యక్షులు బోళ్ల.సుదర్శన్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి పాలన చేతగాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ ఆసులైనటువంటి యూనివర్సిటీ భూములు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకాన్ని పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వారికి దార దాతత్వం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు బిజెపి ఎమ్మెల్యేలను బీజేవైఎం నాయకులు అక్రమంగా చేయడం జరిగిందని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారని ఆయన ఘాటుగా విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ద్వంద.విధానాలకు నిదర్శనమని ఆయన అన్నారు.

వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నాయకుల పై జరిగిన అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పాలన సాగిస్తుందన్నారు రాష్ట్రంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తే విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేసి అక్రమ అరెస్టు చేయడం జరిగింది ఇది సరైనది కాదన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర సచివాలయం గేట్లను తొలగించి రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం అన్నారు కానీ ఈరోజు విద్యార్థులపై అక్రమ కేసులతో అరెస్టులతో యూనివర్సిటీ మొత్తం బుల్డోజర్లతో అటవీ ప్రాంతాన్ని తొలగించి మూగజీవుల ప్రాణాలు తీస్తున్నారని ప్రజాస్వామాన్ని కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే భూ అక్రమాలకు పాల్పడితే రాష్ట్రంలో విద్యార్థులు వారి నుండి నేర్చుకోవాల్సింది ఏందన్నారు ఈరోజు కూడా యూనివర్సిటీలో బుల్డోజర్లు నడిపిస్తూ అటవీ ప్రాంతాన్ని తొలగిస్తున్న పరిస్థితి ఉన్నది వెంటనే వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములు వేలం వేయాలనే ఆలోచనను ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వం ఇదే వైఖరితో ముందుకు పోతే ఎస్ఎఫ్ఐ గా రాష్ట్రంలో అన్ని విద్యార్థి సంఘాలను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్యమాలు ఉధృతం చేసి ఈరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడించైనా సరే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని కాపాడేందుకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుల వేముల జ్యోతి బాస్ బుగ్గ ఉదయ్ కిరణ్ దొడ్డి రాము వరికుప్పల సాయి జశ్వంత్ ప్రసాద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత ఛాందస విధానాలను నూరిపోయడం దుర్మార్గమైన చర్య అని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు.ఏఐవైఎఫ్ వలిగొండ మండల 4వ మహాసభ స్థానిక శివశక్తి ఫంక్షన్ హాల్ లో మారోజు నర్సింహా చారి అధ్యక్షతన జరిగింది.ఏఐవైఎఫ్ జెండాను ధర్మేంద్ర ఎగురవేసి, మహాసభను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ పాలకులు స్వార్థ నీచ రాజకీయాలకు తెరలేపారని వారు ధ్వజమెత్తారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని కానీ ఆ బాధ్యతను మర్చి వికృత మత ఛాందస పోకడలను అనుసరిస్తూ ప్రజల మధ్య విభజన సృష్టించి అశాంతిని నెలకొల్పాలని చూస్తున్నారని, ఈ చర్యలను యువత తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. విద్య, ఉపాది హక్కులు పొందడం మన హక్కు అని వారు అన్నారు.దేశంలో ప్రతి సంవత్సరం 10కోట్ల ఉద్యోగాలు ఆవిరైపోతున్నాయని, కానీ కేవలం ప్రతి సంవత్సరం 10లక్షల ఉద్యోగాలు మాత్రమే పుట్టుకొస్తున్నాయని భారతదేశ సెంటర్ ఫర్ ఎంప్లాయిమెంట్ మానిటరింగ్ సంస్థ గణాంకాలు ప్రకటించాయని వారు అన్నారు. దీనివలన దేశంలో ఆర్థిక సమతుల్యత దెబ్బతింటుందని, పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే ప్రధాన కారణమని వారు అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేయడమే ప్రధాన కారణం అని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ విద్య ,వైద్యం,ఉపాధి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు.వలిగొండ మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, మూసీనదిని ప్రక్షాళన చేయాలని, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, పరిశ్రమలలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ల సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సీపీఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సలిగంజి వీర స్వామి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, గుండెగోని నాగరాజు, సలిగంజి కృష్ణ కుమార్, ప్రదీప్, బొడిగ సుదర్శన్, నార్కెట్పల్లి మత్స్య గిరి, కట్ల యాదగిరి, లతో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువజనులు పాల్గొన్నారులి

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలఉపయోగపడుతున్నాదని కాంగ్రెస్ పార్టీ వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య అన్నారు.పట్టణ కేంద్రానికి చెందిన మహేశ్వరం శైలజకు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంగళవారం మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా ఆదుకునే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ నుండి పేద ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్ అయిటిపాముల రవీంద్ర వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి బత్తిని సత్యనారాయణ గౌడ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య ఎమ్మె లింగస్వామి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్ బుగ్గ ఉదయ్ పల్లెర్ల రాజు మైసోల్ల యాదయ్య దండ మల్లికార్జున్ ఎండి సందాని ఎమ్మే మల్లేష్ జూకంటి ముత్యాలు తదితరులు ఉన్నారు

# కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## గ్రూప్-1 ఫలితాల్లో 210వ ర్యాంకుతో
# ప్రతిభ కనబర్చిన నవీన్‌గౌడ్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ ఇటీవల ప్రక టించిన గ్రూప్ 1 ఫలితాల్లో పట్టణానికి చెందిన యరగాని నవీన్‌గౌడ్ 474 మార్కులతో 210వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచాడు. చిన్నప్పటి నుండి చదువుల్లో చురుకుగా నవీన్ గ్రూప్ 1లో ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులైన మాజీ కౌన్సిలర్ యరగాని గురవయ్యజయలక్ష్మిలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. గ్రూప్ 1లో నవీన్‌గౌడ్ ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. అభినంద నలు తెలియజేసిన వారిలో యరగాని శ్రీనివాస్,జయమ్మ,సత్యనారా యణ,ఉమా,వెంకటేశ్వర్లు,పద్మ, యశోద, వెంకటేష్, భరద్వాజ్, ఉష, ఉమామహేష్, హరీష్,రమేష్,నాగరాణి,కుమార్, సోని,శ్రీజలు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభలను జయప్రదం చేయండి

## - ఏఐటియుసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న





చండూర్, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంఘం చండూరు మండలం 5 వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ చండూరు మండల అధ్యక్షుడు దోటి వెంకన్న పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన చండూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ నేడు చండూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభలకు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించ నున్నారని తెలిపారు. ఈ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్ రావు, భవన నిర్మాణ కార్మిక రంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి యాదయ్య, మొగుదాల శ్రీను, మొగుదాల వెంకన్న, ఎలువర్తి లింగయ్య, ఇరిగి శంకర్, పేర్ల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.


# సన్న బియ్యం ప్రారంభించిన తాసిల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని తహసిల్దార్ బక్క శ్రీనివాసులు మండల కేంద్రంలో ఉన్న రేషన్ షాప్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, వీరమల్ల లోకేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, రేషన్ డీలర్ ఆంజనేయులు, ఆర్నాల్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యక్రాంతం అయిన కాపురాల గుట్టను కాపాడుకుందాం...







## యునెస్కో సభ్యులు ఆదోని వెంకటరమణరావు



***నల్గొండ జిల్లా బ్యూరో***

అన్యాక్రాంతం అయిన కాపురాల గుట్టను కాపాడుకునేందుకు నల్గొండ జిల్లా ప్రజలంతా ముందుకు రావాలని యునెస్కో సభ్యులు ఆదోని వెంకటరమణరావు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో చారిత్రాత్మకంగా నిలిచిపోయిన కాపురాల గుట్టను పట్టించుకునే వారు కరువు అవడంతో రోజురోజుకు కాపురాల గుట్ట పేరు సైతం వినిపించకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ మాదిరిగా పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందాల్సిన కాపురాల గుట్ట ప్రస్తుతం అన్యాక్రాంతం కావడంతో నల్గొండ ప్రాంత ప్రజలు వ్యాపార పరంగా ఉద్యోగ పరంగా వెనుకబడి ఆర్థికంగా బలపడాల్సిన అవకాశమును కోల్పోయి ఆధ్యాత్మికంగా మనశాంతి కరువై మానసికంగా తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాపురాల గుట్ట శాలివాహన కాలంనాటిదని ఇది ఏ గ్రామానికి చెందినది కాదన్నారు నల్గొండ పట్టణం మునుగోడు రోడ్డులో పాతబస్తీ గుట్టపైన ఉన్న కాపురాల గుట్ట పేరు తెలియని వారు లేరన్నారు కానీ రానురాను కాపురాల గుట్టను పట్టించుకునేవారు లేకపోవడంతో గుట్ట మొత్తం అన్యాక్రాంతం అవుతుందన్నారు. శాలివాహన ప్రస్తుతం కాలం 14వ శతాబ్ది నుండి ఉన్నటువంటి కాపురాల గుట్ట పద్ధతి సాంప్రదాయాలు ప్రస్తుతం కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాపురాల గుట్టపై పలు రకాల దేవుళ్ళ విగ్రహాలు నేటికీ దర్శనమిస్తున్నాయి అన్నారు. కాపురాల గుట్ట ప్రాంతం సుమారు 600 ఎకరాలతో కూడినటువంటి విశాలమైన ప్రదేశం అలాంటి ప్రదేశం అన్యాక్రాంతం అవడం బాధాకరమన్నారు సర్వేనెంబర్ 699, 124, 308, 16 సర్వే నెంబర్లతో 1982లో మినిట్స్ ఆఫ్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు విచారణ జరిపి సంబంధిత బోర్డును ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది ఆ ప్రదేశంలో కొందరు గుర్తింపు బోర్డును కొందరు గుర్తు తెలియని వారు వారు తొలగించడం బాధాకరమన్నారు. అన్యాక్రాంతమైన కాపురాల గుట్ట పైన శివుని ఆలయం వినాయకుడి విగ్రహం వాయులింగేశ్వర స్వామి విగ్రహం కొంతమేర ధ్వంసం అయిన అమ్మవారి విగ్రహం ఉందన్నారు. గుట్టపై పర్లాంగ దూరంలో ప్రకృతి పరమైన పెద్ద చెరువు ఉందని ఆ చెరువు ద్వారా నాడు పంటలు పండించినటువంటి ఆనవాల సైతం ఆ ప్రాంతంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాజుల పరి పాలన కాలం నుండి ఆ ప్రదేశంలో పంటలు పండేవి నిజానికి కాపురాల గుట్ట అసలు పేరు కాపలాగుట్ట నాటి పోలీసు ఆర్మీ సిబ్బంది ద్వారా శత్రువుల నుండి దేవాలయాలను రాజులను కాపాడుకునేందుకు ఏర్పాటు చేసుకున్న దేవాలయ ప్రదేశం కాలక్రమేన కాపురాలగుట్టగా పేరు గాన్పుందని ఆయన పేర్కొన్నారు. గుట్ట పైన కోటలు రథాల ఆనవాలు ఉన్నాయని ధ్వజ స్తంభాలు అతిథు లకు పర్యాటకులకు ఆహ్వానం పలికేలా దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు. గుట్ట పైన రెండు మూడు చిన్న చిన్న చెరువులతో పాటు ఒక పెద్ద చెరువు ఉందంటూ ఈ రిజర్వాయర్‌లో బోటులో పయనించే సదుపాయం సైతం ఉందన్నారు. ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుట్టకు తగిన రీతిలో సహాయ సహకారం అందించాలని కోరారు. రాకడి పెరిగి నల్గొండ ప్రాంతం ప్రజలు ఆర్థికంగా బలపడుతూ వ్యాపారం పెరుగుతూ నల్లగొండ ప్రాంతం చుట్టూ దాదాపు 600 ఎకరాలతొ విశాలమైన ప్రదేశంలో కాపురాల గుట్ట ఉండటం అందరికీ సంతోసించదగా విషయం అన్నారు. గుట్టకు అభివృద్ధికి తగిన చర్యలు చేపడితే నల్గొండ ప్రాంతం మరో నాగార్జునసాగర్ ప్రాంతంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా వాసులకు ఆధ్యాత్మికంతో పాటు జిల్లా ప్రజలకు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.